క్లుప్తంగా

కోడ్ ఉల్లంఘించిన టీడీపీ నేతలు

గంగవరం: గంగవరంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారు. సోమవారం టీడీపీ తరఫున అమర్‌నాథరెడ్డి నామినేషన్ దాఖలు చేసిన సందర్భంలో ముందురోజు ఆదివారం రాత్రి ఈ నామినేషన్‌కు ప్రజలంతా రావాలంటూ గంగవరంలో దండోరా వేయించారు. ఇది గమనించిన వైఎస్సార్‌సీపీ నాయకులు దండోరాను అడ్డుకోవడంతో వారిపై టీడీపీ నేతలు దౌర్జన్యానికి పాల్పడ్డారు. దీంతో గ్రామంలో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. వైఎస్సార్‌సీపీ నాయకుల ఫిర్యాదు చేయడంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. గ్రామ కార్యక్రమాలకు మాత్రమే తప్పితే ఎలక్షన్ కార్యక్రమాలకు దండోరా వేస్తే కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందని హెచ్చరించారు. ఇరుపక్షాలను చెదరగొట్టారు.

అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ జగనన్న

వి.కోట: దేశంలో అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా ముఖ్యమంత్రి జగన్న నిలిచారని, దీనిని దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను మరోసారి గెలిపించాలని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ సతీమణి పావనీగౌడ కోరారు. సోమవారం ఆమె మండలంలోని బోడిగుట్లపల్లె పంచాయతీలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ, యువరాజు, ఎంపీటీసీ మంజునాథ్, నాయకులు రామచంద్రప్ప, మణి, మురళి, శివ, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీ కండువాలు వేస్తున్న పావనీగౌడ

బోడిగుట్ల పంచాయతీ ఎర్రంపల్లెకు చెందిన టీడీపీ నాయకులు బక్షుసాబ్, వసీం, గోపినాథ్ తమ కుటుంబ సభ్యులు, అనుచరులతో పావనీగౌడ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆమె సాదరంగా ఆహ్వానించారు.

పలమనేరులో ప్రచారాల జోరు

పలమనేరు: పలమనేరు మున్సిపాలిటీ పరిధిలో సోమవారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటేగౌడను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేశారు. పట్టణ సమీపంలోని నీళ్లకుంట, బొమ్మిదొడ్డిలో రాజేష్, పాతపేటలో కమాల్ ఆధ్వర్యంలో ముస్లిం మహిళలు పెద్దసంఖ్యలో కరపత్ర ప్రచారం చేశారు.

భూతాపం తగ్గిద్దాం

పులిచెర్ల (కల్లూరు): పెరుగుతున్న భూతాపాన్ని తగ్గించి భూమికి రక్షణ కల్పిద్దామని నేషనల్ గ్రీన్ కోర్ మాస్టర్ వెంకటసిద్దులు, డివిజనల్ కన్వీనర్ రాజేంద్ర తెలిపారు. ప్రపంచ ధరిత్రి దినోత్సవం పురస్కరించుకుని సోమవా రం కల్లూరు హైస్కూల్లో విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పెరుగుతున్న భూతాపం, వాతావరణ కాలుష్యం, పర్యావరణ పరిరక్షణ అంశంపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, నిర్వహించారు. ఏఎస్‌ఐ రాజారెడ్డి, హెచ్‌ఎం శ్రీవాణి, స్నేహమాలిని, రేణుక, పద్మవేణి, సైదుల్లా, రాజశేఖర్ పాల్గొన్నారు.

5 నామినేషన్లు దాఖలు

పుంగనూరు : పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సోమవారం 5 నామినేషన్లు దాఖలయ్యాయని ఆర్వో మధుసూదన్‌రెడ్డి తెలిపారు. టీడీపీ అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి, ఆయన సతీమణి చల్లా సుప్రియ, కుమారై చల్లా పూజారెడ్డి మూడు సెట్ల నామినేషన్లు వేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ తరఫున జీ.మురళిమోహన్, ఎస్‌డీపీఐ పార్టీ తరఫున షేక్ జమీర్ నామినేషన్లు దాఖలు చేశారు.

ఐఏఎస్ నా లక్ష్యం



తండ్రితో రూపేష్

సదుం: మండలంలోని జోగివారిపల్లె పంచాయతీ పాతపేటకు చెందిన రూపేష్ పది ఫలితాల్లో 594 మార్కులు సాధించాడు. అన్నమయ్య జిల్లా గ్యారంపల్లె రెసిడెన్షియల్ పాఠశాలలో అతను చదువుతున్నాడు. తండ్రి ఎల్లప్ప వ్యవసాయంపై ఆధారపడి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఐఏఎస్ కావడమే తన లక్ష్యమని రూపేష్ చెప్పాడు.

కళ్యాణం..కమనీయం



రామకుప్పం: స్థానిక రామకుప్పంలోని శ్రీ అన్నపూర్ణాంబ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో సోమవారం స్థానిక జ్యోతినగర వైశ్య(గాండ్ల) సంఘం ఆధ్వర్యంలో గిరిజా కళ్యాణోత్సవం కనుల పండువగా నిర్వహించారు.

గుడుపల్లెలో..

గుడుపల్లె: శ్రీ ప్రసన్న రాళ్లగంగమాంబ కళ్యాణోత్సవం సోమవారం రాత్రి వేద పండితుల ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భక్తులు విశేషంగా వచ్చి ముడుపులు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు.

రాయలపేటలో..



పెద్దపంజాణి: మండలంలో రాయలపేటలోని శ్రీకోదండరామ స్వామి ఆలయంలో సోమ వారం రాత్రి సీతారాముల కల్యాణోత్సవం భక్తజన సందోహం నడుమ నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

● ఎన్నికల ప్రచారంలో వెంకటేగౌడ



వెంగంవారిపల్లెలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



కడతట్లపల్లెలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

బైరెడ్డిపల్లె: పేద ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఎన్నికల్లో ఆశీర్వదించాలని పలమనేరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.వెంకటేగౌడ కోరారు. మండలంలోని వెంగంవారిపల్లె సచివాలయ పరిధిలోని గ్రామాల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ, జగనన్న ముఖ్యమంత్రిగా ఉంటేనే పేద ప్రజలు సంతోషంగా ఉంటారన్నారు. అక్క చెల్లెమ్మలకు డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని మోసం చేసిన పచ్చపార్టీకి ఓటు వేయరాదని, ప్రతిపక్ష పచ్చపార్టీలు చేసే అసత్య ప్రచారాలను నమ్మి మోసపోరాదని విజ్ఞప్తి చేశారు. కుల మతాలు, పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందజేశామని, తెలుగుదేశం పార్టీలో పాలనలో జన్మభూమి కమిటీ సిఫార్సు చేసిన వారికే మాత్రమే పథకాలు అందించేవారన్నారు. పూటకో పార్టీతో జతకట్టే బాబును ప్రజలు నమ్మరాదన్నారు. ఒకప్పుడు మోదీని, పవన్ కళ్యాణ్‌ను ఎంతగానో విమర్శించిన ఆయన ఇప్పుడు వారితో జత కట్టడం కేవలం స్వార్థ రాజకీయ ప్రయోజనాలేనని, దీనిని గుర్తెరిగి ప్రజలు కూటమికి బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, రాజంపేట ఎన్నికల పరిశీలకులు బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి, వైస్ ఎంపీపీలు నారాయణస్వామి, రూప, మండల కన్వీనర్ కార్తీక్, మండల వైఎస్సార్‌సీపీ యూత్ ప్రెసిడెంట్ మహేష్, సర్పంచులు రవిచంద్రబాబు, బాలక్రిష్ణగౌడు, వెంకటేష్, రాజప్ప, చంద్రమౌళి, దేవేంద్రరెడ్డి, ఎంపీటీసీ జగదీష్, నాగరాజు, వినాయకం, పార్టీ నేతలు తబ్రాజ్‌బాషా, ఫైజుల్లా, రామరాజు, జయకుమార్‌రెడ్డి, కేశవులు, శ్రీనివాసమూర్తి, రవి, రాజప్పగౌడు, ప్రభాకర్‌గౌడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మంచి కోరే వారికే దైవాశీస్సులు: ఎమ్మెల్యే



నాయకులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

వి.కోట: రాష్ట్రంలో ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో పేద ప్రజలకు ముఖ్యమంత్రి జగనన్న ఎంతో మేలు చేశారని, ప్రజల మంచి కోరే మాకు ఆ దేవుని ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. మండలంలో జంగంగురివేపల్లెలోని శ్రీ మైలేరు మల్లేరుస్వామి ఆలయంలో సోమవారం నూతన విగ్రహ ప్రతిష్టాపన, పూజార్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రత్యేకపూజలు, అభిషేకాల్లో పాల్గొన్నారు. అనంతరం పార్టీ ముఖ్యనేతలు, నాయకులతో ఎన్నికల ప్రచార కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శులు పీఎస్ నాగరాజు, ఎస్‌పి గౌస్, పంచాయతీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాడిపోషణ కూడా తెలియని కిరణ్

● అపహాస్యం చేసిన వైఎస్సార్ సీపీ నేతలు

పుంగనూరు: ముఖ్యమంత్రిగా పని చేసినా పాడి పోషణ గురించి కూడా ఏమాత్రం అవగాహన లేని దద్దమ్మ నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ నాయకులు అపహాస్యం చేశారు. సోమవారం పుంగనూరు పర్యటనలో కిరణ్‌కుమార్‌రెడ్డి.. పశువులు నాలుగేళ్లు పాలిస్తాయని, ఆ పాల డబ్బు దోపిడీ చేస్తున్నారని కిరణ్ తన ప్రసంగంతో నవ్వుల పాలయ్యారు. కిరణ్ మంత్రి పెద్దిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఖండిస్తూ ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, బోయకొండ ఆలయ చైర్మన్ నాగరాజారెడ్డి, సచివాలయాల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిల చొరవతో పుంగనూరు నియోజకవర్గం ఐదేళ్లలో ఎంతగానో అభివృద్ధి చెందిందని, రానున్న ఎన్నికల్లో కిరణ్‌కు డిపాజిట్లు కూడ రావని, మతతత్వ పార్టీలతో ఉమ్మడి పోరాటానికి వస్తున్న అభ్యర్థులను ప్రజలు చిత్తుగా ఓడిస్తారని జోస్యం చెప్పారు.

వైఎస్సార్ సీపీ గెలుపు కోసం ప్రచారం



సదుం: ప్రచారం చేస్తున్న నాయకులు.

సదుం: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి చొరవతో మండలంలో ఎంతో అభివృద్ధి చేశారని, దీనిని దృష్టిలో ఉంచుకుని మరోసారి ఎన్నికల్లో వారిని ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని మాజీ ఎంపీపీ పెద్దిరెడ్డి ఇందిరమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, పెద్దిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. మండల కేంద్రంలో పలు ప్రాంతాల్లో సోమవారం వారు ఎన్నికల ప్రచారం చేశారు. ఎంపీపీ ఎల్లప్ప, సర్పంచ్ ఉషారాణి, ఎంపీటీసీ సభ్యుడు ఆనంద, వైస్ ఎంపీపీ బాబురెడ్డి, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మంగళంపేటలో..



పులిచెర్ల(కల్లూరు): మంగళంపేటలో

పులిచెర్ల(కల్లూరు): పుంగనూరు శాసన సభ్యులుగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, రాజంపేట ఎంపీగా మిధున్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సోమవారం మంగళంపేటలో వైఎస్సార్ సీపీ నాయకులు కరపత్ర ప్రచారం చేశారు. జేసీఎస్ కన్వీనర్ ముర్వత్ బాషా, సర్పంచ్ మధు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు నాగరాజ ప్రసాద్, రాయల్ మోహన్, కలాం, శ్రీనివాసులు రెడ్డి, మునిరాజ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో జోరుగా ఎన్నికల ప్రచారం

గంగవరం: ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు రెడ్డెప్ప, వెంకటేగౌడను గెలిపించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంతోపాటు కీలపట్ల, కొత్తపల్లె, మేలుమాయి, కలగటూరు సచివాలయాల పరిధిలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, గిరిరాజారెడ్డి, చలపతిరెడ్డి, వినోద్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, పంచాయతీల నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కరపత్ర ప్రచారం చేశారు.



కంచిబందార్లపల్లెలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ

గుడుపల్లె మండలంలో..

గుడుపల్లె: మండలంలోని కంచిబందార్లపల్లె, ఓయన్‌కొత్తూరు, అగరం, కుప్పిగానిపల్లె గ్రామ పంచాయతీలలో ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ క్రిష్ణమూర్తి ఆధ్వర్యంలో కరపత్ర ప్రచారం చేశారు. కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్‌జే భరత్‌కు, ఎంపీ అభ్యర్థి రెడ్డప్పకు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సర్పంచులు రామమూర్తి, దేవప్పనాయుడు, నాయకులు గోపి వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.





గంగవరం: కలగటూరులో ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు, కొత్తపల్లెలో..

సత్తా చాటిన ప్రభుత్వ స్కూళ్లు

● పెరిగిన ఉత్తీర్ణత శాతం



అమూల్య



రెడ్డి రాహుల్

పలమనేరు: మండలంలో టెన్త్ పరీక్షలకు సంబంధించి 89 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 9 ప్రభుత్వ పాఠశాలల నుంచి పరీక్షలు రాసిన 718మంది లో 581మంది ఉత్తీర్ణులైయ్యారని ఎంఈవోలు లీలా రాణి, బాలసుందరం తెలిపారు. స్థానిక బాలికోన్నత పాఠశాల విద్యార్థిని అమూల్య 577 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. రెడ్డి రాహుల్ 567(పలమనేరు బాలుర ఉన్నత పాఠశాల), నవ్యశ్రీ 559 (పెంగరగుంట)మార్కులతో ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. తృతీయ స్థానంలో నిలిచారు.

హాస్టల్ విద్యార్థుల ప్రతిభ

పలమనేరు: పలమనేరు ఏఎస్‌డబ్ల్యూవో పరిధిలోని ఏడు ఎస్సీ సంక్షేమ హాస్టళ్లలో మొత్తం 46మంది బాలబాలికలు పరీక్ష రాయగా వీరిలో 36మంది పాసయ్యారు. కొలమాసనపల్లె, రాయలపేట, బంగారుపాళెం, గుడిపాల హాస్టళ్లు వందశాతం ఫలితాలను సాధించాయి. అలాగే, స్థానిక బీసీ హాస్టల్ టెన్త్ విద్యార్థులు 23లో 19మంది పాసయ్యారని వార్డెన్ సోమసుందర్ రెడ్డి తెలిపారు.

కీలపట్ల హైస్కూల్ విద్యార్థిని మండల టాపర్

గంగవరం: మండలంలోని కీలపట్ల జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని లక్ష్మీప్రసన్న 566 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. స్రవంతి 564 (గొర్రెలదొడ్డి జెడ్పీ హైస్కూల్)మార్కులతో రెండవ స్థానంలో నిలిచింది. మండలంలోని మొత్తం 15 జెడ్పీ హైస్కూళ్లకు సంబంధించి పరీక్షలు రాసిన 497మంది లో 472మంది పాసైనట్టు ఎంఈఓ-1 వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఉత్తీర్ణత 95 శాతం సాధించినట్టు చెప్పారు. ఇక, మండల టాపర్‌గా నిలిచిన పేదింటి విద్యా కుసుమం లక్ష్మీ ప్రసన్న తనకు సివిల్స్ చేయాలనే లక్ష్యమని చెప్పింది.



లక్ష్మీప్రసన్నతో తల్లి మమత

91.88 శాతం ఉత్తీర్ణత

పెద్దపంజాణి: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు 91.88 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ గోపాల్ రెడ్డి తెలిపారు. మండలంలో పరీక్షలు రాసిన 689 మంది విద్యార్థినీ విద్యార్థుల్లో 633 మంది ఉత్తీర్ణులయ్యారని ఆయన పేర్కొన్నారు. శంకర్రాయలపేట జ్యోతీబా పూలే బాలికల పాఠశాల, అప్పినపల్లె, రాజుపల్లె, పెద్దవెలగటూరు, చిన్నేపల్లె ఉన్నత, గుట్టూరు జేఎంజే పాఠశాలలు వంద శాతం, నిడిగుంట ఉన్నత పాఠశాల 97.06 శాతంతో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలవగా, రాయలపేట ఉన్నత పాఠశాల 76.43 శాతంతో చివరి స్థానంలో నిలిచినట్టు చెప్పారు. మండల టాపర్‌గా ధరణి 579 మార్కులు సాధించింది. 2, 3 స్థానాల్లో శంకర్రాయలపేట, గుట్టూరు పాఠశాలలకు చెందిన రుచితారెడ్డి, హర్షిత ఉన్నట్లు తెలిపారు.

ట్రిప్పర్ డ్రైవర్ కుమార్తె మండల టాపర్



కె.ధరణి

పెద్దపంజాణి: మండలంలోని శంకర్రాయలపేట మహాత్మా జ్యోతీబా పూలే ప్రభుత్వ వెనుకబడిన తరగతుల(బాలికల) సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని కె.ధరణి 579 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. విద్యార్థి తల్లిదండ్రులు బంగారుపాళ్యం మండలం పెరుమాళ్లపల్లెకు చెందిన ప్రతాప్ గౌడ్, ప్రభావతి. తండ్రి ట్రిప్పర్ డ్రైవర్. తమ కుమార్తె మంచి మార్కులు సాధించడంతో వారి ఆనందానికి అవధుల్లేవు. తాను 5వ తరగతి నుంచి ఇదే పాఠశాలలో చదువుతున్నానని, టీచర్ల ప్రోత్సాహం, ప్రత్యేక తరగతుల బోధనను సద్వినియోగం చేసుకుని మంచి మార్కులు సాధించినట్టు ధరణి తెలిపింది. భవిష్యత్తులో సీఏ చదివి చార్టెడ్ అకౌంటెంట్ అవడమే తన లక్ష్యమని చెప్పింది.

గురుకుల పాఠశాలల ప్రభంజనం



దివ్య | హారిక | తనుశ్రీ

బైరెడ్డిపల్లె: మండలంలోని కమ్మనపల్లె గురుకుల పాఠశాల విద్యార్థులు పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ శోభ తెలిపారు. సి.తన్మయి (592) బి.దివ్య (588) బి.హారిక (586) ఆర్.తనుశ్రీ (585) ఎం.అమృత 584 మార్కులు సాధించినట్టు చెప్పారు. మొత్తంగా పరీక్షలు రాసిన 78మందిలో 36 మంది 550 మార్కులకు పైగా, 42 మంది 500 పైచిలుకు మార్కులు సాధించినట్టు చెప్పారు. అలాగే కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ స్వరూప తెలిపారు. అలాగే బైరెడ్డిపల్లె ఉర్దూ పాఠశాల, మోడల్ స్కూల్ 100 శాతం, కడపనత్తం ఉన్నత పాఠశాల 98, పెద్దచల్లారగుంట ఉన్నత పాఠశాల 95, బైరెడ్డిపల్లె బాలికల పాఠశాల 90, తీర్థం ఉన్నత పాఠశాల 90, మూలతిమ్మేపల్లె పాఠశాల 89 శాతం, లక్కనపల్లె ఉన్నత పాఠశాల 85 శాతం, నెల్లిపట్ల ఉన్నత పాఠశాల 81, బేలుపల్లె ఉన్నత పాఠశాల 79 శాతం, బైరెడ్డిపల్లె బాలుర పాఠశాల 78 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓలు సాయిలీల, సుబ్రమణ్యం తెలిపారు.

పదో తరగతిలో 85 శాతం ఉత్తీర్ణత



మసూద | ఆయేషా బేగం | షఫిన్ తాజ్

వి.కోట: మండలంలో టెన్త్ పరీక్షలు రాసిన 1067 మందిలో 903 మంది ఉత్తీర్ణులై 85 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ చంద్రశేఖర్ తెలిపారు. వాణి టాలెంట్ హైస్కూల్ విద్యార్థిని జయశ్రీ 589 సాధించి మండల టాపర్‌గా నిలిచింది. మసూద 570 మార్కులు (ప్రభుత్వ బాలికల హైస్కూల్, అయేషాబేగం 567 (పాముగానిపల్లె), షఫిన్ తాజ్ 564 (బాలికల హైస్కూల్) మార్కులు సాధించారు.

పుంగనూరు నియోజకవర్గం



పి.వెంకటేష్ | ఎస్.సమీన్‌తాజ్ | ఇ.ధరణి



జస్మిత | మణికంఠ రోహిత్ | జి.కవిత



మూడే భానుప్రియ | భవ్య | యశస్విని



చంద్రహాసిని | కుషిత | పూజారెడ్డి



ఏఆర్.శైలేష్

పుంగనూరు: పదవ తరగతి పరీక్షల ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు విజయఢంకా మోగించారు. స్థానిక కొత్తయిండ్లు హైస్కూల్‌లో 227 మందికి గాను 186 మంది ఉత్తీర్ణలయ్యారని ప్రిన్సిపల్ సుబ్రమణ్యం సోమవారం తెలిపారు. వీరిలో ఏఆర్.శైలేష్ 583, పి.వెంకటేషులు 582, జి.హర్షవర్దన్ 576, ఎ.మోహన్‌కుమార్ 574, జి.విజయభాస్కర్‌రెడ్డి 573 మార్కులు సాధించారు. అలాగే అడవినాథునికుంటలోని మోడల్ స్కూల్‌లో 77 మందికిగాను 76 మంది పాసయ్యారని ప్రిన్సిపల్ రమ తెలిపారు. ఎస్.సమీన్‌తాజ్ 578, ఇ.ధరణి 572, ఎ.అక్షయ 571 మార్కులు సాధించారు. పట్టణంలోని బీసీ హాస్టల్‌లో 46 మందికిగాను 41 మంది పాసయ్యారు. మూడే భానుప్రియ 555, భవ్య 554 మార్కులు సాధించినట్లు సంక్షేమశాఖాధికారి నరసింహులు తెలిపారు. జెడ్పీ బాలికల హైస్కూల్‌లో 106 మందికి 92 మంది పాసయ్యారని హెచ్‌ఎం రుద్రాణి తెలిపారు. చంద్రహాసిని 585, కుషిత 582 మార్కులు సాధించారు. అలాగే లీనార్డ్ మున్సిపల్ హైస్కూల్‌లో 47 మంది పాసైనట్లు హెచ్‌ఎం ఉషారాణి తెలిపారు. వీరిలో సీతాహారిక 581, కె.పూజారెడ్డి 571 మార్కులు సాధించారు. అలాగే పట్టణంలోని రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమిలో 47 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు డైరెక్టర్ చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. మణికంఠ రోహిత్ 591, కవిత 590, కుసుమిత లక్ష్మీ 587, వినుత 587, ఖాజల్ 580, అలాగే కృష్ణారెడ్డి శ్రీ చైతన్యలో యశస్విని 595, జాన్విత 593, జ్ఞానహాసిని 593, కుషి సాయిసత్య 591, రాంకుమార్‌రెడ్డి 593, భావనసాయి 590 మార్కులు సాధించారు. విద్యార్థులను టీచర్లు, వారి తల్లిదండ్రులు అభినందించారు.

చౌడేపల్లె 89.23 శాతం ఉత్తీర్ణత



రెడ్డి రాణి | యశస్విని | మానస

చౌడేపల్లె: టెన్త్ ఫలితాల్లో మండలంలో 89.23 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ కేశవరెడ్డి తెలిపారు. ఏ.కొత్తకోట ఉన్నత పాఠశాల విద్యార్థిని సి.రెడ్డిరాణి 577 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. సి. యశస్విని 563 (చౌడేపల్లె ఉన్నత పాఠశాల), బి.మానస 560 (మర్రిమాక్కులపల్లె) మార్కులతో ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు, ఏ.కొత్తకోట, మేకలచిన్నేపల్లె, దాదేపల్లె, కాటిపేరి ఉన్నత పాఠశాలలు వందశాతం, పుదిపట్ల 96.81శాతం, పరికిదొన 94శాతం, మర్రిమాకులపల్లె 92.59శాతం, చౌడేపల్లె 79.84శాతం, చారాల 79.10 శాతం, విజయవాణి ప్రైవేటు పాఠశాల 91.30శాతం ఉత్తీర్ణత సాధించాయి.

సదుం 95 శాతం ఉత్తీర్ణత



మణి | కృష్ణతేజ

సదుం: మండలంలో 95 శాతం మంది టెన్త్ విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని ఎంఈఓలు శ్రీరాములు, దామోదర తెలిపారు. 258 మందికి 242 మంది పాస్ అయినట్టు చెప్పారు. ఎంజేపీ గురుకుల పాఠశాలలో వంద శాతం, సదుంలో 92 శాతం, బూరగమందలో 84 శాతం, పాలమందలో 87 శాతం, చెరుకువారిపల్లెలో 95 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. మణి 589 మార్కులు (ఎంజేపీ),కృష్ణతేజ 572 (సదుం), మనోజ్ 561(పాలమంద) మార్కులు సాధించారు.

రెండు హైస్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత



జాస్మిన్ | సంజన | గీతేష్

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని ఐదు హైస్కూళ్లలో కావేటిగారిపల్లె, మంగళంపేట హైస్కూల్ వంద శాతం ఉత్తీర్ణత సాధించాయని ఎంఈఓలు సిద్ధరామయ్య, తాతయ్య తెలిపారు. మండలంలో మొత్తం 349మందికి గాను 331పాసయ్యారు. కల్లూరు హైస్కూలు విద్యార్థిని జాస్మిన్ 586 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. 584మార్కులతో సంజన (ఎల్లంకివారిపల్లె), 583 మార్కులతో గీతేష్(కల్లూరు) ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు.

సత్తా చాటిన సర్కార్ విద్యార్థులు



పరహబేగం | గోవర్ధన్ | షహ్నమ



పర్వానా | సానియా | నిఖిత



అబిబుల్లా

రొంపిచెర్ల: రొంపిచెర్ల మోడల్ స్కూల్‌కు సంబంధించి పరీక్షలు రాసిన 48 మంది టెన్త్ విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యారు. ఎం.పరహబేగం 568, షహ్నమ 554, పర్వానా 550 మార్కులు సాధించారు. బాలుర ఉన్నత పాఠశాలలో అబీబుల్లా 566, బాలికల ఉన్నత పాఠశాలలో నిఖిత 560 మార్కులు సాధించారు. రొంపిచెర్ల బీసీ హాస్టల్‌లో 22 మందికిగాను 20 మంది పాసయ్యారు. వీరిలో గోవర్ధన్ 556, సమీవుల్లా 552 మార్కులు సాధించారు. రొంపిచెర్ల ఉర్దూ ఉన్నత పాఠశాలలో పరీక్షలు రాసిన 16 మందీ పాసయ్యారు. సానియా 521 మార్కులు సాధించింది. కస్తూర్బా గురుకుల ఉన్నత పాఠశాలలో 36 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో రెడ్డిప్రసన్నకు 538 మార్కులు వచ్చాయి. మొత్తంగా మూడు స్కూళ్ల వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. పెద్దమల్లెల ఉన్నత పాఠశాల 91 శాతం, బొమ్మయ్యగారిపల్లె ఉన్నత పాఠశాల 89 శాతం, గానుగచింతల ఉన్నత పాఠశాల 87 శాతం, బాలుర ఉన్నత పాఠశాల 88 శాతం ఫలితాలు సాధించాయి.

కుప్పం మండలం ఉత్తీర్ణత 90.8 శాతం



శరత్ | బిందుమాధవి

కుప్పం: పట్టణంలోని బాలుర ఉన్న పాఠశాల 117 మంది టెన్త్ విద్యార్థుల్లో వంద మంది ఉత్తీర్ణత సాధించారు. శరత్ 576, తౌసీఫ్ 543, అబ్దుల్ ఆలీం 543 మార్కులతో తొలి మూడు స్థానాల్లో నిలిచారు. అలాగే, ఆర్‌పేట హైస్కూల్ విద్యార్థులు 52 మందిలో 48 మంది పాసయ్యారు. వీరిలో బిందు మాధవి 565, దౌలత్ 556 మార్కులు సాధించారు. కస్తూర్బా బాలికల ఉన్నత పాఠశాలలో 36లో 35 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 34 మంది ఫస్ట్ క్లాస్‌లో పాసైనట్టు ప్రిన్సిపల్ తెలిపారు.



చైత్ర | పవిత్ర

కుప్పం రూరల్: పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కుప్పం మండలం 90.8 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ2 రాజారామ్ తెలిపారు. మండలంలోని 27 ఉన్నత పాఠశాలలకు నుంచి పరీక్షలు రాసిన 1381 మందిలో 1254 మంది ఉత్తీర్ణులైనట్లు చెప్పారు. పరమసముద్రం గురుకుల పాఠశాల విద్యార్థిని చైత్ర 582, పవిత్ర (వసనాడు) 580, శరత్ 576 (కుప్పం బాలుర ఉన్నత పాఠశాల) మార్కులతో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు.

ప్రభుత్వ పాఠశాలలతోనే సాధ్యమైంది



తల్లిదండ్రులు సుబ్రమణ్యం, కవితతో పవిత్ర

మేము కూలీ పనులతో జీవిస్తున్నాం. మా కూతురు కవితను మొదటి నుంచి వసనాడు ఉన్నత పాఠశాలలోనే చదివిస్తున్నాం. ఈ ఐదేళ్లలో ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల స్కూళ్లలో బోధన, వసతులు కార్పొరేట్ స్కూళ్లకంటే మిన్నగా ఉంటున్నాయి. మా పాప విజయానికి ఇవే కారణమయ్యాయి. ఎంతో సంతోషంగా ఉంది. ఇదంతా ప్రభుత్వం చలువే.

గుడుపల్లె ఉత్తీర్ణత 89 శాతం



కావ్యశ్రీ | విద్యాబాయ్

గుడుపల్లె: టెన్త్ ఫలితాల్లో మండలం 89 శాతం ఉత్తీర్ణత సాధించింది. 11 జెడ్పీ హైస్కూళ్లు, మోడల్ స్కూల్, కస్తూర్బా గురుకుల పాఠశాలల నుంచి పరీక్షలు రాసిన 584 మందిలో 520 మంది ఉత్తీర్ణులయ్యారు. కావ్యశ్రీ 587 (సోడిగానిపల్లె జెడ్పీ హైస్కూల్), విద్యాబాయ్ 572 (గుడుపల్లె) మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు.

మండల టాపర్ అఫ్సాన



అఫ్సాన

రామకుప్పం: మండలంలో పరీక్షలు రాసిన 645 మంది టెన్త్ విద్యార్థుల్లో 635 మంది ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖాధికారులు తెలిపారు. విజలాపురం జెడ్పీ హైస్కూలు విద్యార్థిని అఫ్సాన 589 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. స్వాతి 579, అయేషా 577 మార్కులతో ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు.

మెరిసిన సర్కారీ బడులు



ఎస్.ఎల్. మీనా | బి.హిందుశ్రీ | ఎం.కౌశిక్

శాంతిపురం: మండలంలోని 19 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి 10వ తరగతి పరీక్షలు రాసిన 760 మంది విద్యార్థుల్లో 738 మంది ఉత్తీర్ణత సాధించారు. ఏపీ మోడల్ స్కూలు విద్యార్థిని తుమ్మిశికి చెందిన ఎస్.ఎల్. మీనా 582, బి.హిందుశ్రీ 577 (శాంతిపురం హైస్కూల్), ఎం.కౌశిక్ 574 (గురుకుల పాఠశాల) మార్కులతో టాపర్లుగా నిలిచారు. సోగడబల్ల, దండికుప్పం, కెనమాకులపల్లె, శివరామపురం, 64 పెద్దూరు, సి.బండపల్లె జెడ్పీ హైస్కూళ్లు, ఏపీ మోడల్ స్కూలు, కస్తూర్బా, అంబేడ్కర్ గురుకుల పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి.

పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



నిత్యానందిని, యశస్విని

కుప్పం రూరల్: తమ స్కూలు పదవ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించినట్టు కుప్పం పబ్లిక్ స్కూల్ చైర్‌పర్సన్ శాంత చెప్పారు. నిత్యానందిని 589, యశస్విని 588, అంబసాంద్ర సింధు 584 మార్కులతో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచినట్టు తెలిపారు. 25 మంది విద్యార్థులు 550పైగా, 44 మంది 500 మార్కులకు పైగా సాధించినట్టు పేర్కొన్నారు.